THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 (02071) ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H 92

సంపుటి: 19 సంచిక: 91 ** హైదరాబాదు, సోమవారం 11-4-966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక ప్రచురణలు

[illegible]	[illegible]
[illegible]	14.00
మూడు నెలలకు	7.00
[illegible]	[illegible]
[illegible]	[illegible]
మూడు నెలలకు [illegible]	[illegible]

వివాహములకొఱకు
ప్యూర్ సిల్క్ & చేనేత చీరెలు
ఆర్. ఆర్. గోపాల్
పత్తర్‌గట్టి, ఫోన్: 41854,
హైదరాబాద్

వచ్చేఏడు 970 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి

మహారాష్ట్రలో మొదటి కొయినా ప్రాజెక్టు

భారత విద్యుదుత్పత్తి అభివృద్ధిని వివరిస్తూ ప్రారంభోత్సవసభలో యూనియన్ మంత్రి ఫఖ్రుద్దీన్ ప్రసంగం

కొయినా, ఏప్రిల్ 10

కొయినా ప్రాజెక్టు మొదటి యూనిట్టు యూనియన్ మంత్రి ఫఖ్రుద్దీన్ అహమద్ నేడు ప్రారంభోత్సవము జరిపారు.

ఈ సందర్భములో ప్రసంగిస్తూ, కొంకాయి, పూనా ప్రాంతములో పరిశ్రమల అభివృద్ధి నాశించి యీ ప్రాజెక్టు నిర్మాణము చేపట్టామని యూనియన్ మంత్రి చెప్పారు. యీ ప్రాజెక్టు విద్యుచ్ఛక్తి సతారా, షోలాపూరు, కొల్లాపూరు రాష్ట్రములోని మరికొన్ని జిల్లాలకుకూడా ఉపయోగపడుతుందన్నారు.

ఇదొక ప్రత్యేక పద్ధతిన నిర్మించబడుతున్నదని మంత్రి చెప్పారు. పవర్ హౌస్, కాండూటీ విస్తీర్ణం అంతా భూగర్భములోనే నిర్మించబడింది.

దీని నిర్మాణ దశలు మూడు గడచిన తర్వాత 860 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. మహారాష్ట్ర విద్యుత్సరఫరాలో ఇది చెప్పుకోతగ్గదని మంత్రి చెప్పారు.

భారత దేశములో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయుటకు వనరులు అపారముగా ఉన్నాయనీ, మొత్తము 41 మిలియన్ కిలోవాట్ల విద్యుత్‌ను మన దేశము ఉత్పత్తి చేయగలదని ఫఖ్రుద్దీన్ చెప్పారు

అణుశక్తితో విద్యుత్‌ను ఉత్పత్తి చేసే విధానము మన దేశములో ప్రస్తుతము బాల్య దశలో ఉన్నదనీ, మరికొంత కాలము గడచిన తరువాత కూడా పెద్ద యెత్తున విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చనీ మంత్రి అన్నారు

మూడు ప్రణాళికల కాలంలోనూ విద్యుదుత్పత్తి అభివృద్ధికి అపారంగా పనిజరిగిందని మంత్రి చెప్పారు. మొదటి ప్రణాళికారంభములో దేశపు విద్యుత్ ఉత్పత్తి శక్తి 2.8 మిలియన్ కిలోవాట్లనీ, ఇది మూడవ ప్రణాళికాంతానికి పది మిలియన్ కిలోవాట్లకు పెరిగిందనీ మంత్రి చెప్పారు. 15 సంవత్సరాలలో ఉత్పత్తి శక్తి వాటుగు రెట్లు పెరిగిందని వివరించారు

గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయవలసిన అవసరాన్ని మంత్రి వివరించారు. గ్రామాలకు ఇదొక సౌకర్యము మాత్రమే గాదనీ, గ్రామీణ పరిశ్రమలకూ, పొగు నీటి తోడుటకూ ఇది అవసరమని మంత్రి చెప్పారు. ఈ రంగములో కూడా మనము చాలా అభివృద్ధిని సాధించినట్లు చెప్పారు. మొదటి ప్రణాళిక అరంభములో 8,640 గ్రామాలకే విద్యుత్ సరఫరా అవుతుండేదనీ 3వ ప్రణాళికాంతానికి 10,176 గ్రామాలకు సరఫరా అవుతున్నదనీ మంత్రి అన్నారు.

రానున్న ఐదు సంవత్సరాలలో దేశపు విద్యుదుత్పత్తిశక్తి రెండు రెట్లకు మించి పెరుగుతుందనీ, విద్యుచ్ఛక్తి లక్ష గ్రామాలకు ఇవ్వబడుతుందనీ అన్నారు.

విద్యుచ్ఛక్తికి దేశము దాహంగా ఉన్నదనీ, నిరిడీ తిర్వలసిన అవసరమున్నదనీ మంత్రి అన్నారు.

వైదిక ధర్మ ప్రచార సమితి ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 10

నల్లకుంటలో శ్రీ చగన్‌లాల్ విజయవర్గీయ గృహమున ప్రచార సమితియొక్క ఎన్నికలు జరిగినవి. ఎన్నికయినవారు అధ్యక్షులు శ్రీ వేదమూర్తం వీరభద్రరావు, ఉపాధ్యక్షులు శ్రీ చగన్‌లాల్ విజయవర్గీయ, శ్రీ మంగళ సత్యనారాయణఆర్య, కార్యదర్శి శ్రీ కె. శంకరయ్యఆర్య, ఉపకార్యదర్శి శ్రీ బి. శ్రీశైలం ఆర్య, జగన్నాథం. ప్రచార మంత్రి వేదవ్రత ఆర్య, కోశాధిపతి మూల్ చంద్ విజయవర్గీయ, ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా కూడా ఎన్నుకోబడినారు.

దక్షిణ వియత్నాం అందోళన తీవ్రతరము చేయుటకు బౌద్ధుల చర్యలు

సైగాన్, ఏప్రిల్ 10

దక్షిణ వియత్నాం సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా అందోళన జరుపుటకు బౌద్ధ సంఘమువారు ప్రత్యేక కార్యావరణ పంథాను యేర్పాటు చేశారు.

లోగడ కొన్ని ప్రభుత్వాలను తలకిందులు చేసిన సమయములో అనుభవమున్న ఇద్దరు బౌద్ధ సన్యాసులు ఈ కార్యవర్గంలో వున్నారు.

ఉత్తర ప్రాంతాన ఉన్న దానాంగ్, న్యూ నగరాలలోని 760 మంది అమెరికన్ పౌరులను సైగాన్‌కు తరలించారు. ఈ నగరాలమీద వైనిక ప్రభుత్వ సైన్యాలు గాలి చేస్తూయున్నవదంకులు జరుపుచేశాయి.

ఆరునెలల్లో ఎన్నికలుజరుపుతామని సైనిక ప్రభుత్వం ప్రకటించ లేకపోవుట, ఆందోళన తీవ్రతరంచేయుటకు ప్రత్యేక కమిటీని నియమించవలసి వచ్చిందని, ఉద్యమ నాయకులలో ఒకరైన శ్రీ థాంబూ తెప్పారు

రామగుండంలో కార్బొనైజేషన్ కర్మాగారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

రెండు లక్షల 40 వేల టన్నులు ఉత్పత్తి చేయగల లోటెంపరేచర్ కార్బొనైజేషన్ కర్మాగారాన్ని రామగుండంలో ఏర్పాటు చేసే అవకాశాలు వున్నాయి.

హైదరాబాదులోని రీజియనల్ రిసెర్చి లాబొరేటరీవారు రూపొందించిన నమూనాపై ఈ కర్మాగారము రూపొందించబడుతుంది. తులాబొరేటరీ ఈ కర్మాగారపు పథకాన్ని విరాగ రేడిగనుల సంస్థకు అందజేసింది

ఈ కర్మాగార నిర్మాణానికి పన్నూడు కోట్లు ఖర్చవుతుందనీ, అంచనా వేయబడింది.

దీని ఉత్పత్తి వంటకాల తయారీలో ఇంధనముగా ఉపయోగపడుతుంది.

ఈ కర్మాగారంలో తయారయ్యే ఇంధనం ఆంధ్రప్రదేశ్‌కు ఒక్కచానికే కాక, పొరుగు రాష్ట్రాలకు కూడా ఉపయోగపడుతుందని భావించబడుతున్నది.

ఈ కర్మాగారపు ఏర్పాటుకు కొలిదళలో విదేశీమారకద్రవ్యం అంత ఎక్కువగా అవసరం వుండదని అంటున్నారు.

ఈ కర్మాగారం, వంటయింటి ఇంధనాన్ని తయారుచేయుటేకాక, జారు, ఫినాయిల్సు ప్లాస్టిక్ పరిశ్రమకు అవసరమైన రెసిన్లు ఉత్పత్తి చేస్తుంది

ఇట్టి ఇంధనపు ఉత్పత్తివల్ల అనవుల్లోని కర్ర పొదుపై, అడవుల పెరుగుదలకు తోడ్పడగలదని భావించబడుతున్నది. ఈ ఇంధనాన్ని వాడి పిడకల వాడకాన్ని తగ్గించితే, దాన్ని యెరువుగా వాడటముద్వారా కొమ్మిది మిలియన్ టన్నుల అధిక పంటను పొందవీలవుతుందని అంచనా వేయబడుతున్నది.

దళిత జాతీయుల సంక్షేమానికి విద్యా బోధ, ఆర్థికాభివృద్ధి ప్రధాన అవసరం

అస్పృశ్యతా నివారణకు నగరంలో పలువురి సూచనలు

హైదరాబాద్, ఏప్రిల్ 10

కేంద్రప్రభుత్వ సమీపించిన అస్పృశ్యతా నిర్మూలన పథకాలు అమలు చేస్తున్నవి, ఇళ్ళ స్థలాలు లేనివారికి 5 సెంట్ల భూమి పంపిణీ చేస్తూ వారికి అవసరమైన మంచినీటి బావులను త్రవ్వించి వారి పిల్లలకు ఉపకార వేతనాలు నమూర్చి నంతేనా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కృషిచేస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పినారు

ఆంధ్రప్రదేశ్ కృషి

హరిజనుల-గిరిజనుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక రకాల పథకాలు అమలు చేస్తున్నవి, ఇళ్ళ స్థలాలు లేనివారికి 5 సెంట్ల భూమి పంపిణీ చేస్తూ వారికి అవసరమైన మంచినీటి బావులను త్రవ్విస్తూ వారి పిల్లలకు ఉపకార వేతనాలు నమూర్చి సంతృప్తిపరిచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కృషిచేస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పినారు

కేంద్ర రాష్ట్రాల ఆహారఉత్పత్తి కార్యక్రమాల నిర్ణయం

తెలంగాణ ఎలిమెంటరీ పాఠశాలలకు గ్రాంటు మంజూరు చేయాలని ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

1966-67 లో ఆహార ధాన్యాల ఉత్పత్తిని 95 నుండి 97 మిలియను టన్నుల వరకు సాధించాలని కేంద్ర ప్రభుత్వము రాష్ట్రాలు లక్ష్యాన్ని నిర్ణయించుకొని అందుకు అనుగుణముగా ఉత్పత్తి కార్యక్రమాలను నిర్ణయించుకున్నాయి.

రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వ్యవసాయ మంత్రులు రెండు రోజుల సమావేశం నేటితో ముగిసింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర వ్యవసాయ ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వ్యవసాయ మంత్రులు ఆహార ఉత్పత్తి కార్యక్రమాన్ని నిర్ణయించుటకు ప్రత్యేకంగా సమావేశం కావడం ఇదే తొలిసారి అని వివిధ రాష్ట్రాలలో ఎక్కువ ఉత్పత్తిచేసే మేలిరకం విత్తనాలను 6 మిలియన్ల ఎకరాలలో వేయడానికి నిర్ణయించామని ఈ సంబంధంగా పూర్తి వివరాలను రూపొందించడము గూడా జరిగిందని తెలిపారు.

ఈ ఆహారోత్పత్తి కార్యక్రమాన్ని అమలుజరుపడంలో కేంద్రం రాష్ట్రాలు తమ తమ బాధ్యతలు ఏమిటో స్పష్టముగా నిర్ధారించుకొనుటకు నిర్ణయం చేసుకొనబడినది ఈ ఉత్పత్తి సాధన కార్యక్రమంలోని వివిధ దశలకు కాల నిర్ణయం గూడా జరిగింది ఈ కార్యక్రమాన్ని అమలు పరచే అధికారుల బాధ్యతలు గూడా స్పష్టీకరించబడుతాయని వివరించారు.

ఎక్కువ ఫలసాయాన్ని ఇచ్చే విత్తనాలవాడకంద్వారా వాల్గల సంవత్సర ప్రణాళికాకాలంలో 26 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాన్ని అదనముగా పండించవచ్చని అంచనా వేస్తున్నారు. ఎక్కువ ఫలసాయాన్నిచ్చే విత్తనాల ఉత్పత్తి విస్తృతమైన కేంద్ర విత్తనాల క్షేత్రాలు కలిగిన రాష్ట్రానికి ఒకటిచొప్పున ఏర్పాటవుతుందట. ఇట్టి క్షేత్రాలు 5 నుండి 11 వేల ఎకరాలవరకు ఉండగా ఈ మిత్రమైన పోలియట్ యూనియన్ సహకారంతో వ్యవసాయ నిపుణులు తెప్పించబడుతాయని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కేంద్ర విత్తనాల క్షేత్రాలు రాష్ట్రప్రభుత్వాలు కనీసం ఎకరాల వైశాల్యపు విత్తనాల క్షేత్రాల ఏర్పరచాయి.

ఎక్కువ ఉత్పత్తిచేసే విత్తనాలవల్ల వచ్చేయేడు అదనముగా నాల్గువందల నుండి 5 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను పండించుట సాధ్యంకాగలదని తలచబడుతున్నది ఖరీఫ్, రాబీ పంట కార్యక్రమం చర్చించబడినది

నజాలీ, యు. పి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రయోగ పూర్వకంగా ఎక్కువ దిగుబడి ఇచ్చేవి విత్తనాలు వాడి చూడబడినవి. సాధారణ విత్తనాలవల్ల ఎకరానికి ఒక టన్నుపై 800 మణుగుల ధాన్యం లభ్యమైతే ఈ విత్తనాలవల్ల 5 నుండి 60 మణుగుల ధాన్యం లభ్యమవుతుంది

అధిక ఫలసాయపు విత్తనాల కార్యక్రమాన్ని రెండు లక్షల టన్నుల ఎరువులు అలాట్ చేయబడుతాయి. ప్రభుత్వ ఆహార ధాన్యాలకై రెండు ధరల నిర్ణయించాలని ఒకటి విత్తనాల నాటుకాలానికి మూడు, రెండవది పంటల కోతకుముందని ఈ సమావేశంలో అభిప్రాయం వ్యక్తీకరించబడింది. రానున్న గడ్డునెలల ఆహార అవసరాల పూర్తికి తగుడానికి ప్రభుత్వము అన్ని ఏర్పాట్లను చేస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

చైనా విస్తరణపట్ల అమెరికా ఆందోళన

చైనా చెలిమిచేస్తున్న పాకిస్తానును అమెరికా కావాలనే ఇప్పుడు మందలించటంలేదని భారత ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

చిన్న ఆరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఆదివారం జరిపిన సమావేశం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అత్యంత సన్నిహితాలను ఇచ్చినట్లు నిర్ధారణ చేసింది.

ఇదేవిధంగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా అధినేతలు పదస్థాపించిన మిత్ర వైఖరిని కూడా సమావేశం గమనించింది

ప్రధాని తమ యాత్రానుభవాలను వివరించారు.

చిన్న దేశాలతో మిత్ర సంబంధాలను అభివృద్ధి చేసుకొనుటకు భారత దేశం విస్తరించరాదని ప్రధాని అన్నారు

దానాటికి అభివృద్ధి అవుతున్న చైనా-పాకిస్తాన్ సంబంధాల యెడల అమెరికా వైఖరి పరుటని సభ్యులు వ్యక్తపరిచారు.

చైనా విస్తరణను అరికట్టుటకు అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఈ దశలో పాకిస్తానును తీవ్రంగా విమర్శించితే, ఆదేశం పూర్తిగా చైనాతో చేరిపోతుందేమోనని అమెరికా భయపడుతున్నదని శ్రీమతి ఇందిరాగాంధి వివరించారు

భారత-అమెరికా కౌన్సిలేషన్ సంస్థ స్థాపనా ప్రతిపాదనను ప్రధాని బలపరచారు.

పశ్చిమగోదావరిజిల్లా నుండి హైదరాబాదుకు వెయ్యి టన్నుల బియ్యం

హైదరాబాద్, ఏప్రిల్ 10

పశ్చిమ గోదావరి జిల్లా నుండి ఈ నెల తొలివంట బియ్యం హైదరాబాద్ నగరానికి వెయ్యి టన్నులు, విశాఖపట్టణానికి వెయ్యి టన్నులు లభిస్తాయి ఆ జిల్లాలోని ప్రభుత్వ గోదాములలో 5 వేల టన్నుల బియ్యం నిలువచేయబడుతాయి

ఈ జిల్లాలో వర్తకులవద్ద 80 వేల టన్నుల బియ్యం, 40 వేల టన్నుల వడ్లు ఉన్నాయి. ఈ జిల్లాలో ప్రభుత్వము మరియు వర్తకుల నిల్వలున్న వడ్లు, బియ్యం ఈ జిల్లా ప్రజలకు అవసరాలకు సరిపోతాయి.

గోధుమమండలాలపై నిర్ణయం

కేంద్ర ఆహారమంత్రి శ్రీసుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

గోధుమ ఉత్పత్తియ్యే రాష్ట్రాల ముఖ్యమంత్రులు చాలా మంది ప్రస్తుత గోధుమ మండలాల కొనసాగింపునకే తమ అనుకూల్యాన్ని వ్యక్తపరచారు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రస్తుత గోధుమ మండలాల రద్దు చేయాలని కోరగా ఒక రాష్ట్రము ముఖ్యమంత్రి విశాల గోధుమ మండలాల ఏర్పరచాలన్నారు.

ఎక్కువ ఫలసాయాన్నిచ్చే మేలిరకం విత్తనాల సేద్యము గూర్చి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వ్యవసాయ మంత్రులు నేటి మధ్యాహ్నం చర్చను పూర్తిచేశారు ఈ సమావేశానికి మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పంజాబ్, యు. పి. బిహార్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు హాజరయినారు.

గోధుమ మండలాలవలు కేంద్ర ప్రభుత్వం వారంరోజులలోగా నిర్ణయాన్ని తీసుకొనగలదని కాబోయే ముఖ్యమంత్రి కేంద్ర వ్యవసాయ మంత్రి సుబ్రహ్మణ్యం చేసు ప్రతిపాదనలు తెలిపారు. ప్రస్తుత గోధుమ ఉత్పత్తి అయ్యే రాష్ట్రాలు ఒకొక్కటిఒకొక్క గోధుమ మండలముగా వ్యవహరిస్తున్నాయి. గోధుమ ఉత్పత్తి దారులకు లాభసాటిధరలు లభించడములో ఈ మండలాలవల్ల కొన్నిఇబ్బందులుఉన్నాయని వానిని తొలగించవలసి నదిగా కొందరు ముఖ్యమంత్రులు కోరారు

ఆహార కార్పొరేషన్ అన్ని రాష్ట్రాలకు తన కార్యకలాపాలను విస్తరించేయడానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు అంగీకరించారు.

గోధుమ మండలాలను ప్రస్తుతం వలె కొనసాగించుటకు రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ సుముఖత్వాన్ని వ్యక్తంచేశాయి పంజాబ్ చేసిన ప్రతిపాదనకు గోధుమ మండలాలు ఏర్పరుస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయి ఇకబిహార్, గుజరాత్ రాష్ట్రాలు గోధుమ మండలాల రద్దును కోరాయి. యు. పి. ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ గోధుమ, పప్పులు ఇతర కాయధాన్యాలకై ఏర్పరచిన మండలాలు ఉంటేనే బాగుంటుందని అన్నారు.

1967 అఖరుకు పరిపాలనా సంస్కరణ కమిటీ నివేదిక

భోపాల్, ఏప్రిల్ 10

శ్రీ ముఖ్యమంత్రి దేశాయి అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పరచిన పరిపాలనా సంస్కరణ కమిటీ నివేదిక 1967 అఖరువరకు అధ్యయనాలు జరపవలసి ఈ కమిషన్ అధ్యక్షుడు శ్రీ పాటీల్ తెలిపారు.

ఈకమిటీ చాలా తక్కువగా ఖర్చుచేసి ఆదర్శప్రాయంగా ఉండగలదని పరిపాలనా అధికారి గూర్చి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించుటకు వివిధ రాష్ట్రాలకు వెళ్ళగలదని గూడా వీరు తెలిపారు

ఆయుధోత్పత్తికి సాంకేతిక పరిజ్ఞాన సాధనావశ్యకత

విదేశీయులమీద ఆధారపడకుండా ఉండుటకు ఇదొక్కటే మార్గమని రక్షణ మంత్రి

తిరుపతి, ఏప్రిల్ 10

దక్షిణోత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించుటకు దేశీయ సరుకులను వాడటానికి తగినంత శాస్త్రీయ పరిశోధన జరుగవలసిన అవసరాన్ని రక్షణ మంత్రి శ్రీ చవాన్ పొగిడెప్పారు

రక్షణ పరిశోధన-అభివృద్ధి సంస్థ కొమ్మిదవ వార్షికసభలో ప్రసంగిస్తూ, రక్షణ మంత్రి రక్షణ సరుకులకు భారత దేశం ఎంతోకాలం విదేశాలపై ఆధారపడి వుండలేదన్నారు. దుర్మార్గమణ దారుణ ఎదుర్కొంటగలిగిన మన శక్తి ఆయుధోత్పత్తికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించాం అన్నదానిపై ఆధారపడి వుంటుందన్నారు

1962 లో జరిగిన చైనా దురాక్రమణ, దేశ రక్షణకు, అప్రమత్తులై ఉండవలసిన అవసరాన్ని చాటుకున్నదన్నారు 1965 మనదేశానికి తీవ్ర ప్రతిష్ఠను తెచ్చినదంటూ, పాకిస్తాన్ దురాక్రమణను నిరోధించిన సంఘటనను వివరించారు

అధునాతన యుగంలో అధునాతన మారణాయుధాల ఉత్పత్తి, పరిజ్ఞానం మరం అర్థించవలసి వుంటుందన్నారు అపుడే విదేశీయుల దురాక్రమణ పథకాలను పమ్ముచేయగలమన్నారు.

నాల్గవ ప్రణాళికలో కుటుంబ నియంత్రణకు రు. 95 కోట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

వాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలములో కుటుంబ నియంత్రణకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడుతుంది రు. 95 కోట్లు ఈ కార్యక్రమానికయి ఆలాటు చేయబడినవి. వాల్గవ ప్రణాళికలో ఆరోగ్యానికయి ప్రత్యేకించబడిన మొత్తం రు. 949 కోట్లు కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలుకయి కేంద్రప్రభుత్వం ప్రత్యేకశాఖను ఏర్పరచింది. కుటుంబ నియంత్రణకయి కమిషనర్ ఏర్పరచబడినారు.

ఆత్యయిక స్థితి తొలగింపుపై నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

ఆత్యయిక స్థితిని ఎత్తివేయడంపై కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావడానికి కనీసం కొన్ని వారాలయినా పట్టుతుంది

రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆత్యయిక పరిస్థితిని తొలగించడం వలన కలిగిన ఇబ్బందులు పాయాలని, లిఖితపూర్వకంగా తెలిపారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

సెప్టెంబరులో బెంగాలూరు ఎ.ఐ.సి.సి. సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

ఈ సంవత్సరం సెప్టెంబరు నెలలో బెంగాలూరులో జరుగనున్న ఎ.ఐ.సి.సి. సమావేశంలో రాబోవు జనరల్ ఎన్నికలకయి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికను రూపొందించడం, ఎన్నికల ప్రచార పద్ధతులు పోటీరూపాయలను సమాలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కాంగ్రెస్ పార్లమెంటరీ కమిటీ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ అధ్యక్షత వహించారు

బొంబాయిలో మే నెల 21 నుండి 28 వరకు కాంగ్రెసు కేంద్ర ఎన్నికల కమిటీసమావేశం వుంటుంది. కాంగ్రెసు ఎన్నికలలో పోటీ చేయుటకు పెట్టుకోవేవారి జాబితాలు యువకులకు తేలికగా వారికి నిర్ణయించాలని ఒకొక్కవ్యక్తి ఎన్ని టికెట్లు కావలసినప్పుడు తేలికగా ఉండాలని కొందరు పక్షులు మాటిచారు.

ఆయుధోత్పత్తికి సాంకేతిక పరిజ్ఞాన సాధనావశ్యకత

విదేశీయులమీద ఆధారపడకుండా ఉండుటకు ఇదొక్కటే మార్గమని రక్షణ మంత్రి

తిరుపతి, ఏప్రిల్ 10

దక్షిణోత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించుటకు దేశీయ సరుకులను వాడటానికి తగినంత శాస్త్రీయ పరిశోధన జరుగవలసిన అవసరాన్ని రక్షణ మంత్రి శ్రీ చవాన్ పొగిడెప్పారు

రక్షణ పరిశోధన-అభివృద్ధి సంస్థ కొమ్మిదవ వార్షికసభలో ప్రసంగిస్తూ, రక్షణ మంత్రి రక్షణ సరుకులకు భారత దేశం ఎంతోకాలం విదేశాలపై ఆధారపడి వుండలేదన్నారు. దుర్మార్గమణ దారుణ ఎదుర్కొంటగలిగిన మన శక్తి ఆయుధోత్పత్తికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించాం అన్నదానిపై ఆధారపడి వుంటుందన్నారు

1962 లో జరిగిన చైనా దురాక్రమణ, దేశ రక్షణకు, అప్రమత్తులై ఉండవలసిన అవసరాన్ని చాటుకున్నదన్నారు 1965 మనదేశానికి తీవ్ర ప్రతిష్ఠను తెచ్చినదంటూ, పాకిస్తాన్ దురాక్రమణను నిరోధించిన సంఘటనను వివరించారు

అధునాతన యుగంలో అధునాతన మారణాయుధాల ఉత్పత్తి, పరిజ్ఞానం మరం అర్థించవలసి వుంటుందన్నారు అపుడే విదేశీయుల దురాక్రమణ పథకాలను పమ్ముచేయగలమన్నారు.

రోడీషియాపై బ్రిటిషు తీర్మానానికి భద్రతా సమితి ఆమోదం

న్యూయార్క్, ఏప్రిల్ 10

రోడీషియాకు మూడవ చేరకుండా చూచుటకు అవసరమైతే బలప్రయోగంకూడా చేసే అధికారం బ్రిటనుకు ఇచ్చే తీర్మానాన్ని భద్రతా సమితి నిన్న ఆమోదించింది,

తీర్మానానికి అనుకూలంగా పదుగురు ఓటుచేశారు, ఐదుగురు సభ్యులు సమావేశానికి హాజరుకాలేదు.

అవసరమైతే హింసనుఉపయోగించయినా రోడీషియా తిరుగుబాటు ప్రభుత్వాన్ని బ్రిటన్ తొలగించాలని బ్రిటన్ తీర్మానంపై చర్చజరిగిన సందర్భంలో రష్యా, మరిమూడు ఆఫ్రికా దేశాలు భద్రతాసమితికి సూచించాయి.

ఉగాండా, మాలి, సైప్రస్ లు రోడీషియాతో అన్ని వ్యాపార సంబంధాలన్నిటినీ తెంచివేయాలని సూచించాయి.

ఇది బ్రిటిషు తీర్మానానికి సవరణలే అయినా, బ్రిటన్ కోరిన దానికన్నా తీర్మాన సవరణలు తీవ్రంగా వున్నాయి.

పోర్చుగీసువారి అధీనంలోవున్న దైనా రేవుకుండా అయిల్ రోడీషియాకు చేరకుండా చూచుటకు అవసరమైతే హింసను కూడా ఉపయోగించుటకు అవకాశం వుండాలని బ్రిటిషు ప్రతినిధి కోరారు. వీరి వాదాన్ని అమెరికా, నెదర్లాండు దేశాలు బలపరచాయి.

లోగడ భద్రతా సమితి ఆమోదించిన తీర్మానాన్ని బ్రిటన్ సరిగా అమలుజరపకపోవటంచేతనే రోడీషియా తిరుగుబాటు ప్రభుత్వం బలపడినదని పోలియట్ ప్రతినిధి అన్నారు.

వివాహములకు కొత్త సరుకులు
నీలకంఠం నర్సములు
బట్టల దుకాణం
N.N CLOTH MERCHANT
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఫోన్: 41807.

నల్లగొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆరుట్ల లక్ష్మీనర్సింహారెడ్డి (మధ్యన)తో నిజామాబాదు జిల్లా ప్రతిభా రచయితలు ఎడమనుండి రెండోవారు ఈ వ్యాస రచయిత.

నల్లగొండ ఎంతో అభివృద్ధి చెందవలసిన జిల్లా

నిజామాబాదు జిల్లా ప్రతిభా రచయితల బృందం గత నెల 28 వ తేదీ సాయంత్రం నిజామాబాదునుంచి జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ సజ్జన్ సింగ్ అధ్యక్షతలో నల్లగొండ జిల్లా పర్యటన నిమిత్తము బయలుదేరి మరుసటి ఉదయము 29 వ తేదీన భువనగిరి చేరుకున్నది. ఈ బృందానికి జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ ఉపేంద్రరావు, బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసర్ శ్రీ భూమయ్య, నల్లగొండ పౌర సంబంధాల అధికారి శ్రీ మధాకర్ రావు స్వాగతము ఇచ్చారు. ఆ తర్వాత వి. డి. వో శ్రీ భూమయ్య భువనగిరి గురించి కొన్ని వివరాలు చెప్పారు. భువనగిరి బ్లాక్ నల్లగొండలో ప్రగతి పథములో ముందంజవేస్తూ ఉన్నది. మంచినీటి సౌకర్యమువల్ల బ్లాక్ పాలిత్యచూపుతు ఉన్నది. హరిజనవాడలో మంచినీటి సరఫరా నిమిత్తము ప్రత్యేక పథకాన్ని నడుపుతున్నారు. హరిజనవాడలో మంచినీటి సరఫరా నిమిత్తము ప్రత్యేక పథకాలు, సమజూరడము లేదు. ఎందుకంటే కరువుదయ, అజ్ఞాన బంధ కారములో మగ్గి యున్నది. హరిజన జాతియైనందువల్లనే కనీసము హరిజన విధులు అంధకార బందురంగా నైనా ఉండకుండా చూడాలని, ప్రభుత్వము కరణించి, హరిజన విధులలో విద్యుచ్ఛక్తి దీపాలు పెట్టాలని తలచి, దానికి తగిన బడ్జెటును కూడా కేటాయించింది. ఇట్టి విషయాన్ని శ్రీ గోపాల్. బిహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగారు కూడా అనేక పర్యాయములు బహిరంగసభలలో జిల్లా పరిషత్ మీటింగ్‌లలో చెప్పియుండిరి. ఇంత జరిగినను మా కరీంనగర్ ఎలక్ట్రిక్ డిపార్టుమెంటు వారికి హరిజన వీధులపై అనురాగము కలుగలేదు.

ఇంత వరకు యెచ్చటకూడా హరిజన వాడలలో ఎలక్ట్రిక్ స్థంభాలు వేయబడలేదు. అంధకార మయమైన, ఇరుకైన హరిజన వాడలకు వెలుగు ప్రసాదించబడలేదు.

పల్లెసీమల మాట అటుంచి, అన్ని హంగులతో దిన దినాభివృద్ధి చెందుచున్న కరీంనగరము పట్టణములోని కొన్ని హరిజన వాడలు కూడా విద్యుచ్ఛక్తి దీపాలకు నోచుకోలేదు. చివరకు పురపాలక సంఘము వారు హరిజన వాడలలో పెట్టవలసిన ఎలక్ట్రిక్ దీపాల స్కీము ప్రకారము ఎస్టిమేట్ చేసిన దానికి చెల్లించిన డిపాజిట్ చెల్లించినారు. ఎలక్ట్రిక్ డిపార్టుమెంటువారు పనులాటి ప్రయత్నము చేయడములేదు. కనీసము వీధులలో స్థంభాలు పెట్టుటోట్లకూడా గుర్తించలేదు. కాబట్టి ప్రభుత్వం వారితో కోరడం ఏమనగా వెంటనే ఎలక్ట్రిక్‌బోర్డు వారికి ఉత్తర్వులు జారీచేయించి నేటా యించిన డబ్బు ప్రకారము కరీంనగర్ జిల్లాకు చెందిన పల్లెసీమలలోని హరిజన వాడలోను కరీంనగర్ పట్టణములోను విద్యుద్దీపాలు పెట్టుటకు పెంటనే తగుచర్యతీసుకొనుటకు ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రభుత్వం దృష్టి తీసికొనుచున్నాను.

ఇట్లు
ఒక బాధితుడు

న్యాయ విరుద్ధమైన చర్య

అయ్యా!

హైదరాబాదుజిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుని ముగ్గురు ఉపాధ్యాయులను పనినుండి తొలగించినది. దీనికి కారణము ఏమిటని అడిగితే "అన్ క్వాలిఫయిడ్" అని చెప్పారు గాని ఈచర్య మిక్కిలి అన్యాయముగా ఉన్నది. ఈ ముగ్గురి సర్వీసు 5 సంవత్సరములైనది. ముందుగా వీరికి ఎటువంటి నోటీసు ఇవ్వకుండా హఠాత్తుగా పనినుండి తొలగించితే వీరల భవిష్యత్తు ఏమిగా వారికి కేవలం రూ. 50 జీతానికే ఉద్యోగిని తీయుట ఒకరుగడు ఆటువంటి సమయములో ఆరు సంవత్సరముల కు దగ్గరకు పని చేసిన వారిని తొలగించుట ఏ మిటి న్యాయము గడచిన ప్రిటిష్ ప్రభుత్వం వలె చెప్పక చెయ్యక ఈలాంటి స్వయం నిర్ణయము సమంచరానిది.

ఒకప్పుడు వీరు అన్ క్వాలిఫయిడ్ అయితే డిగ్రీ చేయుటో క్వాలిఫికేషన్ పూర్తి చేయమని నోటీసు ఇచ్చుటో లేక ఇంక్రిమెంట్స్ ఆపుటో చేయాలిగాని ఇలా మొదటికే మోసం చేస్తే వారి జీవనాధారము ఏమిగా వారికి? హైదరాబాదు జిల్లాపరిషత్తు వారి విషయమునపై న్యాయ సమ్మతముగా ఆలోచించి తిరిగి ఆ ఉద్యోగులను ఉద్యోగములోనికి తీసుకొనాలని కోరుచున్నాను మరియు ఉపాధ్యాయ సంఘమువారు ఈ విషయమునపై శ్రద్ధ వహించి తోటి సోదరోపాధ్యాయ సభ్యులకు న్యాయము చేకూర్చగలరని కోరుచున్నాను.

ఇట్లు
ఒక బాధితుడు

నెహ్రూ స్మారకనిధికి నూతన కార్యదర్శిగా డా. కరణ్ సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

జవహర్‌లాల్ నెహ్రూ స్మారక నిధికి శ్రీమతి ఇందిరాగాంధి స్థానే జమ్ము-కాశ్మీర్ గవర్నర్ డా. కరణ్ సింగ్‌ను నూతన కార్యదర్శిగా నియమించారు.

ఈనిధి నిర్వాహణ విషయమయి ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రులతో చర్చలు జరిపారు.

డా. కరణ్ సింగ్ రేపు నిధి కార్యకలాపాలను, భావి కార్యక్రమాన్ని పత్రికా విలేకరులతో ముచ్చటిస్తారని కూడా ప్రకటించారు.

ఈయేడు 255 మంది యూనివర్సిటీ టీచర్లకు ఆర్థిక సహాయం

యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ చే రు. 2.24 లక్షలు గ్రాంటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ 1966-67 సంవత్సరములో ప్రధమ బహుమతినిమిత్తం 255మంది టీచర్లను ఎన్నిక చేసింది. పైన్సు, ఇంజనీరింగ్, టెక్నాలజీల్లో పరిశోధనలు తేజరిపిస్తుగల కృషిసాగించే యూనివర్సిటీ టీచర్లు కాలేజిటీచర్లకు ఆర్థిక సహాయం చేసే ఈ పథకం క్రింద రూ. 228800 గ్రాంటు మంజూరు చేయబడింది.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కార్యాలయం,
బర్కత్‌పురా—హైదరాబాద్-27

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డువారు తమ పథకముల అమలుజరుపుటకై గేటర్ హైదరాబాద్ మున్సిపల్ హద్దులలోను లేక మున్సిపల్ హద్దులకు 5 మైళ్లలోపుగాని వున్నట్టి భాగీస్థలములపొందుటకై ప్రతిపాదించియున్నారు. భాగీస్థలం ఒకేచోట 5 ఎకరములకు తక్కువలేనట్టి కైశ్యాం కలిగియుండవలెను. పైన పేర్కొన్న సరిహద్దులలోపు పెద్ద భాగీ స్థలముల ప్రదేశములు కలిగియున్నట్టి వ్యక్తులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దిగువ వివరములతో దరఖాస్తులు అసిస్టెంట్ ల్యాండ్ ఎక్విజేషన్ ఆఫీసర్ హౌసింగ్ బోర్డుకు 1-5-1967 లోపు అందజేయవలెను.

ఏ కారణముచూపక ఏ దరఖాస్తునైన నిరాకరించే హక్కు హౌసింగ్ బోర్డుకు గలదు.

1. స్థలములు కలిగియున్న గ్రామం పేరు సమీపము పేరు.
2. స్వంతదారు పేరు.
3. స్థలం కైశ్యాల్యం దాని సర్వే నెంబరు.
4. ఏ విధమైన భూసారం.
5. ఎకరానికి అంచనా ఖరీదు.



ఇప్పుడు శీఘ్రంగా, తృప్తికరంగా విత్తనాలను నాటుట కోర్కెరు

వంత వర్షతికి బదులు, కిర్లోస్కర్ స్వాతి నెం. 6 విత్తనాలను నాటడం శీఘ్రంగా, తృప్తికరంగా, సకాలంలో పూర్తి అవుతుంది.

* ఈ మెషీన్‌ను వద్దనే లాగించవచ్చును * అనేక రకముల విత్తనాలను నాటవచ్చును * బరేసారి, మాడు లైనులో, సాధారణంగా గాని, ప్రత్యేకముగా గాని విత్తనాలను నాటవచ్చును * రెండు వరుసలకు మధ్య దూరమును మార్చుకోవచ్చును * విత్తనాలను, సురక్షితంగా, కావలిసిన లోతుకు నాటుటకై అది డిజైన్ చెయ్యబడినది * విత్తనాలు నాటంతట అవే కప్పుకు పోతాయి * నాటడం మరియు రసాయనిక ఎరువులు చెయ్యడం ఒకే సారి చెయ్యవచ్చును * దృఢంగా వుండి బాగు చెయ్యడానికి సులభంగా వుంటుంది.



Kirloskar

స్వాతి
నెం. 6
విత్తనాల డ్రిల్

కిర్లోస్కర్ బదర్స్ లి. కిర్లోస్కర్‌వాడి, జిల్లా: సంగ్లి

కిర్లోస్కర్ బదర్స్ లిమిటెడ్, 888/2 & 8, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
హెడ్ ఆఫీసు: కిర్లోస్కర్ వాడి, జిల్లా: సంగ్లి (మహారాష్ట్ర స్టేట్)

మన నాయకులు 7

డా॥ యం. చెన్నారెడ్డి 6

శ్రీ దివాకరుని వెంకట సుబ్బారావు

శ్లో॥ ఏకస్మిన్ స్వంచక్రతే పంచదశ
పార్థివశ్చక్రధరః
భాగేమ వీరనృపుతిం కరోతి శుభదః
పృథ్వీకమ్॥

ఏరాశి యందైనను ఇరువదయిదవ భాగయందును, పంచదశాంశయందును చంద్రుడుండినేని శుభఫలముగల వరేందుడగును.

ఈజాతకమందు చంద్రుడు 26 వ భాగయందు మిత్ర శుభనక్షత్రమగు మృగశిరయందున్నాడు. పై శ్లోక భావాను సారమున పంచదశాంశయందుగాక పన్నెండవాంశయందున్నందున, శ్లోకభావమందువివరింపబడినపరిపాలన యోగముప్రాప్తింపక, రాజయోగము మాత్రము సిద్ధించును.

"చంద్రాద్దశమే శేషబలే శేంద్ర
నవమార్థే భూపతిః
చంద్రాత్తు దశమాధిపతి బలవంతుడై శేంద్రములందుగాని, భాగ్యమందుగాని, దిక్తీయమందుగాని స్థితి నొందిన భూపతి యోగము ప్రాప్తించును.

ఈజాతకమందు చంద్రుడు భావమున దశమగతుడుతన్నస్థానదశమాధిపతి. గురువు చంద్రశేంద్రమగురుగ్రహ దశమ భావగతుడు, గాన భూపతి యోగము ప్రాప్తింప వలెను, ఈశ్లోక మందు దశమాధి పతిమనగా, చంద్రాదారభ్య నుండియాశేక చంద్ర భావమునుండి యాయను సందేహమున్నది. దశమ శేంద్రాధి పతియని ఉండిన గురుడని ఈజాతమందు నిర్ణయింప వచ్చును. "దశమ" అనుటకే "శేంద్రముల్లోపించుట వివాదాంశముగాన శాస్త్రజ్ఞులు ఈ హంశమును నిర్ణయింపగలరు.

"శేషే మృద్వంశేవా, శుభాంశేవా శేంద్రే బలాఢ్యే ఆజ్ఞాకర్తా"

దశమాధి పతి మృద్వంశయందుగాని, శుభాంశయందుగాని వుండి, శేంద్ర స్థితినొంది, బలయుతుడైన శాసనకర్తయగును,

ఈజాతకమందు లగ్నాధిపతి, దశమాధి పతియగు బుధుడు, శుభాంశయగు మిథునమందు (స్వనవాంశ) గతుడయి బలయుతుడయినందున ఈ జాతకుడు ఆజ్ఞా కర్తయగుటయేగాక ఈ గ్రహము భావమందు చతుర్థ శేంద్రపరి.

"మాన్యేశాంశేశే సుఖి పుత్రే రాజా"

దశమాంశాధిపతి యొక్క అంశాధిపతి చతుర్థ మందుగాని పంచమమందు గాని స్థితి నొందిన రాజయోగము.

ఈ జాతకమందు దశమాధిపతి బుధుడు ఈతని అంశనాధుడు బుధుడు ఈ గ్రహము చతుర్థ భావగతుడయినందున రాజయోగము ప్రాప్తించినది.

"ద్యూనో నశేంద్ర లోనే సుఖేశే భూపతిః

సప్తమునిచా తక్కిన శేంద్ర లోణములందు చతుర్థాధిపతి స్థితి నొందిన భూపాల యోగము.

ఈజాతకమందు చతుర్థాధిపతిగురువు దశమ శేంద్ర మందున్నందున భూపాల యోగము ప్రాప్తించినది.

శ్లో॥ దృష్ట సుశేంద్ర గురుణోనచ
విత్తతోఽనైశ్చ
చంద్రుడు ఉపచయ స్థితినొందిగురు సంబంధమొందిన రాజయోగము.

ఇందు 'దృష్ట' అను శబ్దమునకు పాఠాంతరమందు సంబంధమని కూడ యున్నది.

ఈ జాతకమందు చంద్రగురులు దశమ ఉపచయ స్థానగతులు గాన ఈ జాతకునకు రాజయోగము ప్రాప్తించుట నిశ్చయము.

ఆత్మకారకుడగు రవి, లగ్నాధిపతితోచేరి చతుర్థ శేంద్రగతుడై గురు దృష్టినొందుట రాజయోగము. భాగ్యాంశగతుడగు బుధుడుతదధిపతియగు గురువు రాజ్య ఆరూఢగతుడు గాగా వీరిద్వారకు పరస్పరవీక్షణప్రాప్తించుట రాజయోగము.

"కేంద్రస్థానాధిపే సౌమ్యే
శుభగ్రహసమాయోగే
కీర్త్యాఢ్యాంతం మహీపతిః

కేంద్రస్థానాధిపతి (దశమాధిపతి) సౌమ్యగ్రహమై, శుభగ్రహవీక్షణ నొందిన లేక శుభగ్రహ యుతినొందిన భూమియందు సత్కీర్తి ప్రాప్తించును.

ఈ జాతకమందు కేంద్రస్థానాధిపతి బుధుడు (సహజ సౌమ్యుడు) శుభగ్రహ యుతుడగు గురువీక్షణనొందుట, ఇరువురూ శేంద్రపరులగుట ఈ జాతకునకు సత్కీర్తి ప్రాప్తిగారణము

ఈ జాతకము నల్లగొండజిల్లా తెలంగాణాలోని చెనుకబడ్డ ప్రాంతముగానే లెక్కలోకి వస్తున్నది.

దాదాపు ఎడారి ప్రాంతంగావుండి ఇంకా సహజమైన అభివృద్ధికి నోచుకోని ఈ జిల్లాలలోని ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కలిగించవలసిన అవసరముంది.

శ్రీరామనవమి మహోత్సవములు

భారతీయ కళాసమితిచే

ఇసామియా బజారులో

హైదరాబాదు, ఏప్రిల్ 10

శ్రీరామ నవమి మహోత్సవాలు వైభవోపేతముగా జరుపబడినవి. ప్రతిరోజూ పలువురు పండితులు ధార్మిక విషయాలను గూర్చి ప్రసంగించారు. వారిలో శ్రీ కేరళ సుబ్రహ్మణ్యశాస్త్రి భారతీయ కళాసమితి గౌరవాధ్యక్షులు గాయకరత్న శ్రీ నోరి నాగభూషణం, శ్రీ కిళాంబి రంగాచార్యులు, శ్రీ కలువకుంట కృష్ణమాచార్యులు, శ్రీ ముదిగొండ శివప్రసాద్ శ్రీ పాలపర్తి సూర్యనారాయణ, శ్రీ గురు రాజాచారి, శ్రీ ధర్మాధికారి ప్రభృతులు ప్రసంగించారు

శ్రీ లెమిటగంటి వెంకటేశ్వర్లుగారి వీణా వాద్యముతోనూ, శ్రీ శాకూర్ రామ్‌సింగ్ ది లుబాతోనూ, కుమారి మాలతి, కుమారి చిత్రల గాత్ర సంగీతముతోనూ, శ్రీ వి. వీణారామశాస్త్రి వారికథా గానముతోనూ ఉత్సవాలకు నిండుతనము చేకూర్చారు.

ఇసామియా బజారు శ్రీ కోదండ రామ మహిళా మండలివారు, ముషీరాబాద్ నవయువక మండలివారు, భారతీయ కళాసమితి భజన బృందం వారు ప్రతిరోజు భజనలు చేశారు.

భారతీయ కళాసమితి నాట్యశాఖ వారు "భక్తరామదాసు" నాటకమును విజయవంతముగా ప్రదర్శించారు మూడవ రోజున బాలబాలికలకు గీతా పఠన పోటీలు జరిపి బహుమతులివ్వబడినవి ఈసమితిచే నడుపబడుచున్న "బాల మండలి" బాలబాలికలచే నృత్య వినోద ప్రదర్శనములతో ఉత్సవములు జయప్రదముగా ముగిసినవి.

మెదక్‌లో శ్రీరామ నవమి

మెదక్, ఏప్రిల్ 10

మెదక్ సాంస్కృతిక సంఘ పక్షమున శ్రీరామ నవమి ఉత్సవములు జరుపబడినవి ధార్మికోపన్యాసములు, హరికథలు పాటకచేరీలు జరిగినవి 5 దినములు చక్కగా నిర్వహింపబడినవి

ప్రతి సంవత్సరమువలె శ్రీశాస్త్రుల్ల వారి చిన నరసింహశాస్త్రిగారిచే రామ నవ రాత్రులు వైభవముగా జరుపబడినవి, పూజాదికములు, అన్నదానము చేయబడినది.

ఈ సంవత్సరము నూతనముగ మెదక్ వర్తకసంఘ పక్షమున ప్రారంభించబడి వైశాఖ పాడ్యమి మొదలు వైశాఖ పూర్ణిమవరకు నవరాత్రములు, హనుమజ్జయంతి వైభవముగ జరుపబడినది.

కృత్రిమ శ్వాస యంత్రం

లండన్, ఏప్రిల్ 10

కర్మాగారాలకూ, ప్రాదరక్షణ దళాలకూ ఉపయోగపడే కృత్రిమ శ్వాస యంత్రాన్ని బకింగ్‌హామ్‌షైర్‌లోని ఫ్లీస్ ఎలక్ట్రిక్ ఎక్విప్ మెంటు లిమిటెడ్ తయారుచేసినది. ప్రమాదంలో ఉన్న వ్యక్తికి ఎంత శ్వాస ప్రక్రియ, ఎంతెంత పద్ధతిలో అవసరమనే అంశాలన్నింటినీ యంత్రమే నిర్ణయిస్తుంది. సర్దుబాట్లేమీ అవసరంలేదు పనిచేయించడం సులభం-ప్రత్యేక వైద్య పరిజ్ఞానం అవసరంలేదు

మెరుగైన కళ్ళజోళ్ళు

డాక్టర్ల నిర్ణయం ప్రకారం అత్యంత శ్రద్ధతో అందమైన ఫ్రేములతో కళ్ళజోళ్ళు సరసమైన ధరలకు తయారుచేయబడును

హార్డీ అండ్ కంపెనీ

124 మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్ ఫోన్: 78116

నగరంలో జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవానికి గవర్నర్ శ్రీ పట్టంథాను పిళ్ళై జ్యోతి వెలిగించారు. ప్రాదేశికోత్సవము చేశారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

డైరెక్ట్ డివిజన్

అమ్మకం ప్రకటన

1. హైదరాబాద్ ఆఫ్ జల్ సాగర్ వాలా నుండి స్లమ్ మటమ్ తీసివేసి, తీసుకొనిపోయే పాక్కును 45 రోజులకొరకు 16-4-68 శనివారం సా॥ 8-00 గం॥ హైదరాబాద్-2 చార్మినార్ "సర్దార్ మహల్" డైరెక్ట్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో బహిరంగ వేలం ద్వారా అమ్మబడును.

2. ఉద్దేశ్యంగల పాటదార్లు రు. 200/- డిపాజిట్ ను పాటకు అనుమతించే లోపు ధరావతు పైకముగా హైదరాబాద్ మున్సిపల్ కమీషనర్ పేర కార్యాలయంలో వగదు చెల్లించవలెను. ఇతర నిబంధనలు, షరతులను దిగువ సంతకం చేసిన వారి కార్యాలయంలో పని రోజులలో చూడవచ్చును,

ఎన్. వెంకటాచార్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
డైరెక్ట్ డివిజన్, హెచ్. ఎమ్. సి.

సర్దార్ మహల్
చార్మినార్, హైదరాబాద్-2

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణముగా, బలహీనత గాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తిను బొస్తుట వలన రోగము నయము కాక, విసుగు చెందిన యెడల ఈ విషయ ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డ్) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్త రోగము లను నయముచేసిన వారినికలిసికొని పుట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం॥, సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

ప్రఖ్యాతి గాంచిన సెంటు మేరిస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

చేనేత పరిశ్రమకు వాడే నూలు

ఎక్సైజు సుంకం వసూలు చేయరాదని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

చేనేత పరిశ్రమకు వినియోగిస్తున్న నూళ్ళపై విధిస్తున్న ఎక్సయిజు సుంకాలను రద్దు చేయనియెడల చేనేత పరిశ్రమ పతనంకాగల ప్రమాదం వుందని హెచ్చరిస్తూ చేనేత కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు ప్రకాశం, కోటయ్య, చామర్తి రమాకాంతరావు, రావి నారాయణరెడ్డి, ఇనుమర్తి వీరభద్రరావు, కాశిన బసవరాజుగారలు గత బుధవారం ఉదయం ఇండియా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారిని కలుసుకొని ఒక విజ్ఞప్తిని అందజేశారు.

ఈ రాయబారవర్గం యింకా ఇలా తెలియచేసింది:

"ఐదేళ్ల క్రిందట నుండి చేనేత పరిశ్రమకు తగు రక్షణ సమకూర్చి, చేనేత పారిశ్రామికుల జీవన పరిస్థితులను మెరుగు పరచడము తమ లక్ష్యము గా చాటుచుండిన ఇండియా ప్రభుత్వము, చేనేత పరిశ్రమకు రక్షణ సమకూర్చకపోగా, ఆర్థికంగా దిగజారిపోయిన వస్త్రాలు గడువుచుండిన చేనేత పారిశ్రామికులపై మితిమీరిన పన్నుల భారాన్ని పెట్టడం అన్యాయము"

"1963-64 నుండి చేనేత పరిశ్రమ వినియోగిస్తున్న నూళ్ళపై విధించబడుచున్న ఎక్సయిజు సుంకాలు రద్దు చేయబడి చేనేత పరిశ్రమకు ప్రయోజనం కలిగించబడగలదని ఆశిస్తున్న సమయములో విడుగుపాటు చందముగా 1966-67 బడ్జెట్టులో చేనేత పరిశ్రమ వినియోగించేనూళ్ళపై 7 కోట్ల రూపాయలకు పైబడిన అదనపు పన్నులు విధించడము చూడ చేనేత పరిశ్రమను చంపబూనడముగా వుంది. కాకపోతే, దేశములో తయారగుచున్న మొత్తం నూలులో రెండు వంతులు ఉపయోగిస్తున్న మిల్లులు తయారు చేస్తున్న బట్టలపై 6 కోట్ల రూపాయలు అదనపు పన్నులనువిధిస్తూ ఒక వంతు మాలును వినియోగిస్తున్న చేనేత పరిశ్రమపై 7 కోట్లరూపాయల పన్నులను విధించడము జరగదు."

చేనేత పరిశ్రమ పరిస్థితులను చక్కచేయ టకొరకని మూడవప్రణాళికలో చేనేత పరిశ్రమాభివృద్ధి పథకాల నిమిత్తం సాలుకు 6 కోట్ల రూపాయలను ఇండియా ప్రభుత్వము కేటాయించింది. కాని యీ మొత్తము కూడా ప్రతి సాలునా పూర్తిగా ఖర్చు కాలేదు. కాని సాలుకు చేనేత పరిశ్రమ వినియోగిస్తున్న నూళ్ళపైన, రంగులు, రసాయనములపైన సుమారు 30 కోట్ల రూపాయలకు మించిన పన్నులను ఇండియా ప్రభుత్వము వసూలుచేస్తున్నది. దీన్ని బట్టి చూడ భారీ యంత్ర పరిశ్రమల పోటీనుండి కుటీర పరిశ్రమలను రక్షించాలన్న లక్ష్యమును ఇండియా ప్రభుత్వము విడనాడినట్లు భావించడం పొరబాటుకాదు. ఈ విధానాన్ని ఇండియా ప్రభుత్వము అవలంబించడం వలన చేనేతపారిశ్రామికులుకోట్లకొలది సంఖ్యలో నిరుద్యోగులై, దేశములో అశాంతి పరిస్థితులు ఏర్పడగల ప్రమాదం వుంది."

ఢిల్లీలో పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య, ట్రాన్స్పోర్టుమంత్రి శ్రీ సంజీవరెడ్డి, కామర్సు మంత్రి శ్రీ సుహ్రాయి షా, ఆర్థిక స్టేటు మంత్రి శ్రీ భగవత్, పప్పలియాకాకాతులు శ్రీ కె. రఘురామయ్య, ప్లానింగు కమీషన్ లో పరిశ్రమల సభ్యుడు శ్రీ జాకేర్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ గారలను కూడా చేనేత కాంగ్రెస్ నాయకులు కలుసుకొని, ఇండియా ప్రభుత్వముయొక్క ప్రస్తుత ఎక్సయిజ్ సుంకాలవిధింపు మారనియెడల చేనేత పరిశ్రమ బాగా దెబ్బతినే ప్రమాదం వుందని, అందువల్ల ప్రజాస్వామికము బలహీనపడటం కూడా సంభవమని తెలియజేశారు. కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ గారు, ఆర్థిక మంత్రి ప్రత్యేకవారు కావడముతో ఈ చిక్కు వచ్చిందనీ, తాను యీవిషయములో ప్రత్యేక శ్రద్ధ తీసికొని, చేనేత పరిశ్రమకు సహాయపడగలనని హామీ యిచ్చారు.

గోల్కొండ గ్రంథాలయమందు రాజేంద్రప్రసాద్ ఆత్మకథ

అనువాదం:- "చాయేశ్వర్"

పు: 820 వెల రు. 20

పరిశీలకులు: ప్రేమ్‌చంద్ పబ్లికేషన్స్ విజయవాడ

(కేంద్రసాహిత్య అకాడమీపురస్కారం)

రాజుల జీవిత చరిత్రలే ఆయాదేశాల చరిత్రఅని ఒక సందర్భములో సుప్రసిద్ధ ఇంగ్లీషు రచయిత కార్లయిల్ అన్నాడు. పరిజాస్వామిక దేశాలలో గొప్ప నాయకుల జీవితచరిత్రలే ఆ దేశాల చరిత్రలు కావడంలో కూడా ఆశ్చర్యం వుండదు.

భారతదేశం ఇంగ్లీషు వారి దాస్యశృంఖలాలనుండి తెగ తెంపులు చేసుకొని స్వేచ్ఛావాయువుల్ని పీల్చడానికి ఈదేశ సంతానం నేలాది సంఖ్యలో రక్తార్పణ చేసింది. ఆ నేలాది ఉడుకురక్తంచిందే సంతానానికి నాయకత్వం వహించిన జాతీయనాయకులు తమ జీవితసర్వస్వం ఈదేశంకోసంధారపోసారుకొందరు నాయకులు అనాటి దేశప్రజల దుస్థితికి తమంతతాముగాకదలికాంతకాలాన్ని ప్రజాసేవకు వినియోగించేవారు. కానివారే క్రమంగా ఆ ప్రజాసేవలో తలమునకలై ఉద్యమాలకు ముందువుండి మార్గదర్శకత్వం చూపక తప్పలేదు.

స్వాతంత్ర్యోద్యమానికిపూర్వం యెంతోమంది నాయకులు నిస్వార్థముగా దేశవిముక్తి కోసం పాటుపడి ఎన్నోకష్టనిష్ఠురాలకులోనయ్యారు. తమ ప్రజలు అంధకారము నుండి స్వాతంత్ర్యపు వెలుగు చూసి తమ జీవితానికి స్వయంగా బాటలు వేసుకోవాలని అహరహం కృషిచేశారు. ఆనాయకులలో జాతీయనాయకులుగా మన చరిత్రలో సజీవులయిన వారు మహాత్మాగాంధి, రాజేంద్ర ప్రసాద్, నెహ్రూ, శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి, తిలక్, గోఖలే, మాలవీయ, లజపత్ రాయ్, టంగుటూరి ప్రకాశం, పొట్టి శ్రీరాములు తదితరులు.

వీరిలో సాత్విక స్వభావముతో దేశానికిసర్వస్వం అర్పించిన గాంధీ ప్రసాద్, శాస్త్రి ఒక కోవకు చెందినవారు. మళ్ళీ వీరిలో శ్రీరాజేంద్ర ప్రసాద్ భీష్మపితామహుడిలా నన భారత చరిత్రలో సర్వదా అజాతశత్రువుగా, శాంతి, గంభీర పదనంతో దర్శనమిస్తూ వుంటారు.

శ్రీ ప్రసాద్ బీహారులోని సారన్ జిల్లాలోవున్న జీరాదేయీ గ్రామములో ఒక జమీందారి కుటుంబములో జన్మించారు. జీరాదేయీకి ప్రక్కనే జమీపూరు గ్రామం. ఈరెండుగ్రామాల మధ్య శ్రీ ప్రసాద్ బాల్యం గడించింది. ఆనాటి గ్రామ్య జీవనం గురించి కళ్ళకుకట్టినట్లు వీరు తమ ఆత్మకథలో అభివర్ణించారు. ఆనాడు ఆ గ్రామాలలో ద్రాక్షపళ్ళు విడిగా చెక్కపెట్టెలో దూదిమధ్యపెట్టి యెంతో అపురూపంగా అమ్మేవారట.

హైస్కూల్లోచదువు పూర్తిచేసుకొని ఎలాగో కష్టపడిన్యాయవాది విద్యనుకూడా పూర్తి చేశారు. ఆ తరువాత లా కాలేజీలో అధ్యాపకత్వం, హైకోర్టులో ప్రాక్టీసు, సాయంకాలం యమ్. ఎల్. కోసం చదువు.

ఇక అక్కడినుండి క్రమంగా వారికి జాతీయ నాయకులతో పరిచయం అవుతూ వచ్చింది. గోఖలేతో సమావేశం. ఆ తరువాత చంపారన్ సంఘటనలకు పూర్వము గాంధీజీతో ప్రథమ పరిచయం.

రాజేంద్ర ప్రసాద్ స్వీజా జీవనం ఉద్ధృతంగా ప్రారంభమైనది. చంపారన్ సంఘటనలనుండి చంపారన్‌తో ఇంగ్లీషువాళ్ళు నీలిమందు కార్ఖానాలకోసం రైతులనిర్బంధించి నీలిమందు పండించేవారు. విధిగా ఆ జిల్లాలో ప్రతిరైతు తన భూమిలోని సారవంతమైన భాగములో కొంత నీలిమందు పండించి ఆ కర్మాగారాలకు ఫరఫరాచేయాలని ఒకరకంగా శాసనం వుండేది. యీ దోపిడి విధానాన్ని విజయవంతంగా సాగించేందుకోసంఇంగ్లీషువాళ్ళుబీద రైతులను నానాహింసలకు గురిచేసేవారు. అక్కడికి తొలిసారిగా గాంధీజీ వెళ్ళి రైతులకు నాయకత్వము వహించారు. రాజేన్ బాబు వకీలుగా వుండి సహాయము చేసేవారు. ఆ తరువాత చంపారన్ విజయం రాజేన్ బాబును ప్రజలకు మరింత సన్నిహితంచేసింది. గాంధీజీ కార్యవిధానాన్ని ప్రసాదు ప్రత్యక్షంగా పరిశీలించి గాఢప్రభావితులయ్యారు.

"క్రమంగా జాతీయ కాంగ్రెసులో వారు సభ్యులుగా చేరి జాతీయోద్యమంలో ఒక భాగమయిపోయారు.

స్వాతంత్ర్యోద్యమంలో వివిన్న మనస్తత్వాలుగల వ్యక్తులతో సంచరించి వివిన్న సంఘటనలను చూసిన తరువాత రాజేన్ బాబు 1947కు పూర్వం జైల్లో వుండగా తమ ఆత్మకథ వ్రాయడం ప్రారంభించారు.

24 ఆగస్టు 1946నాటికి ఏలాసీ (రాజస్థాన్)లో తమ ఆత్మకథను పూర్తిచేశారు. ఆ తరువాత 8 జనవరి 1947 నాటికి అనుబంధముగా ఒక "పరిశిష్టం" కూర్చి మరికొన్ని విశేషాలను రచించారు.

(చివర చేతి చూడుడు)

నేడే చూడండి నేడే చూడండి

వినోదా వారి:

దేవదాసు

కొత్త ప్రింటు (తెలుగు)

కా॥ ఎ. నాగేశ్వరరావు, సావిత్రి లలిత, ఎస్. వి. రంగారావు, ఆర్. నాగేశ్వరరావు

అలంకార్ టాకీస్

సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఉదయశ్రీ విడుదల

4వ సంయుక్త వారం

సహజసన్నివేశ బలంతో పాత్రలలో జీవమై అనుభూతిమయంగా మీరు ఆనందించగల అనువైన ప్రణయగాథ

గోల్డన్ ఫిల్మ్స్

దిల్లగి

దర్శకత్వం: ఎస్. జెనర్జి

సంగీతం:

లక్ష్మీకాంత్ ప్యారెలాల్

కా॥ మాలాసిన్హా, సంజై, నజీమ, విజయకుమార్, జానీకుమార్.

ప్యాలెస్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-30, 9-30

మోహన్ పటాంగాబాద్ — విజయటాకీస్ లాతూర్

రఘువీర్ చిత్రమందిర్ పర్భని

శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

నేటినుండి గురువారం వరకు

ప్రతిరోజు ఉ॥ 11-30కు ఆట:

రాజు పేద

కా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రంగారావు, లక్ష్మీరాజ్యం, ఆర్. నాగేశ్వరరావు.

కమల్ - హైదరాబాద్

ఎల్లరి హృదయలకూ సన్నిహితుడైన నాయకుని సుచిర నటనతో, అందాల నాట్యతారల కనువిందైన శృంగార విలాసాలతో, తెలివితేటలయందే బద్ధమనస్కులైన ఏడుగురు శిష్యుల వినోద విధానంతో అపురూపంగా సృష్టించబడిన మనోహర చిత్రం.

శ్రీ దేవి ప్రొడక్షన్స్

పరమానందయ్య 7 శిష్యులు

దర్శకత్వం: సి. పుల్లయ్య — సంగీతం: ఘంటసాల

నిర్మాత: తోట సుబ్బారావు

కా॥: యన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, కె. ఆర్. విజయ, యల్. విజయలక్ష్మి, ఛాయాదేవి, ముక్కామల, పద్మనాభం, శోభన్ బాబు, రాజ్ బాబు, అల్లు రామలింగయ్య.

కమల్ సాగర్ హైదరాబాద్

అంజలి-సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

అన్ని థియేటర్లలో ఆటల వేళలలో అడ్వాన్స్ బుకింగ్. అంజలిలో డిలక్స్ తరగతికి.

మరియు లక్ష్మీటాకీస్-వరంగల్

పూర్ణా పిక్చర్స్ రిలీజ్

విజయవంతమైన 17వ సంయుక్త వారం

రీగల్ ఖైరతాబాద్ — రాహత్ ముషీరాబాద్ — సెలెక్టు లోతారం

ఆటల సమయాలు

6-00 మరియు 9-30 — 2-15, 6-00, 9-30

ఆశా రిలీజ్

9వ సంయుక్త వారం

సహవాసీలానికి ప్రశాంతభావానికి కాణాచిగా అనేక పరిణతులకు నిలిచిన భారత సతీత్వ ధర్మశక్తిని నిరూపించినగాథ.

రాజ్యం ప్రొడక్షన్స్ శకుంతల (తెలుగు)

నిర్మాతలు: శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం — దర్శకుడు: కె. కామేశ్వరరావు

సంగీతం: ఘంటసాల.

కా॥: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి పద్మశ్రీ నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గీతాంజలి, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 1-45, 5-30, 9-15

మరియు రాజరాజేశ్వరి—వరంగల్ — రమేష్-నిజామాబాద్

10వ సంయుక్త వారం

దీపక్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 2-00, 6-45, 9-30

మరియు శ్రీ నివాస్ - వరంగల్



నేటి రాత్రి నేటి రాత్రి

(మద్రాసు)

* సూరజ్ *

(టెక్నికలర్)

VENUS PICTURES' (MADRAS)

SURAJ

(in TECHNICOLOR)

తా॥ వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, లలితాపవార్, దేవిడ్, ఆగ, జానీవాకర్.

నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి — దర్శకత్వం: టి. ప్రకాశరావు — సంగీతం: శంకర్ - జైకిషన్

జమ్‌ఖుద్ మహల్ (ఏర్ కండిషన్డు), హైదరాబాద్ — మినర్వా నిజాం, హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటల వేళలలో అడ్వాన్సుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి

మరియు అశోక్ - నిజామాబాద్ శ్రీవిజయ- వాన్నకొండ

— అశోక్ దేశాయ్ అండ్ కంపెని, రిలీజ్

15-4-66 శుక్రవారం ఉదయం ఆటతో

గొప్ప ప్రారంభం

ఉత్తమ వినోదాన్నిచ్చే ప్రణయగాథా చిత్రం

మూవీస్థాన్ వారి:

ప్రీత్ న జానే రీత్

నిర్మాత: హెచ్. కె. రవి — దర్శకత్వం: యస్. బెనర్జీ — సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

తా॥ షమ్మీ, కపూర్, బి. సరోజాదేవి విద్దూ, జానీవాకర్, నజీర్ హుస్సేన్, ధుమల్, ప్రవీణ్ చౌదరి, మినాముంతాజ్ వగైరా.

అశోక్, ఆషా హైదరాబాద్ — ప్యారడైజ్ నిజాం, హైదరాబాద్

ఆటల సమయాలు: ప్రతిరోజూ 4 ఆటలు: 11-30, 2-30, 6-00, 9-30

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్

— చిత్రలోక్ రిలీజ్

నేటిరాత్రి నేటిరాత్రి

వార్తా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో బహుమతి పొందిన చిత్రం.

రాజ్యం పిక్చర్స్...

సత్యహరిశ్చంద్ర

మహాభారతంలోని విరాటపర్వం

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, శ్రీమతి లక్ష్మీరాజ్యం.

బసంత్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 3-30, 6-00, 9-30

-పద్మరుగ

గోలకొండ గ్రంథాలయం

(రెండవపేజి తరువాయి)

ఈ ఆత్మకథను రాజెన్ బాబు తన మాతృభాష హిందీలో సరళమయిన శైలిలో వ్రాశారు- తరువాత దీనికి ఇంగ్లీషు అనువాదము కూడా వచ్చింది. కేంద్ర సాహిత్య అకాడమీ పక్షాన ప్రచురితమైన ఈ గ్రంథము హిందీలో నుండి శ్రీ "ఛాయేశ్వరు" (కందికొండసూర్య నారాయణ శాస్త్రి) తెలుగుచేశారు తెలుగునేకకూడా హిందీ మూలము లాగానే సరళమైన న్యాయ హారిక భాషలో సాగింది. అనువాదంలా కాకుండా భావానుసారముగా సహజంగా ఈ తెలుగు రచన సమకూరింది.

162 అధ్యాయాలుగా వున్న ఈ గ్రంథములో రాజెన్ బాబు కొన్ని కొన్ని సంఘటనలను యెంతో ప్రేరణాత్మకంగా రచించారు- అందులో ఒకటి "ఒక మనోరంజకమైన సంఘటన".

1932 మార్చిలో విజయవాడలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశానికి గాంధీతో పాటు శ్రీ ప్రసాదు ఆంధ్రకువచ్చారు. విజయనగరములో వారికి ఆంధ్రులు బ్రహ్మాండమయిన స్వాగతమిచ్చారు. యిక్కడికి రాకపూర్వం అప్పటికి కరువు విలయతాండవంచేస్తున్న ఒరిస్సాకు గాంధీజీ ప్రసాదు వెళ్ళారు- అక్కడిపరిస్థితిని వర్ణిస్తూ

"కరువు పీడితులకు మహాత్మాజీ ఆగమనవార్త అందింది. దూరదూరాలనుంచి యెంతోమంది త్రిజలువచ్చారు- సుహాత్మాజీ వారి అస్థివంజరాలను చూచారు. ఆయనకు అమితదుఃఖం కలిగింది. ఒరిస్సాలో సజీవకంకాళాలను గురించి ఆయన ఒక ఆవేశ పూరితమయిన వ్యాసం ప్రకటించారు. ఈ నిర్భాగ్యులు హాహాకారాలు చేయడం నేను అనేకసార్లు చూశాను. ఒక పెద్దఇంట్లో ఆయన బసచేశారు. ఒకవైపు శ్రీ జగన్నాథజీ విశాల మందిరం పండాలు- ధనవంతుల సుఖమయమయిన జీవితం. అట్టహాసముగా మహాత్మాజీకి స్వాగతపుపేర్పాట్లు. మరొకవంక అన్నా ఈరులయిన ఈ సజీవ కంకాళాలు".

ఒరిస్సాలోనే ఒక సభలో గాంధీజీ ప్రసంగిస్తూ వుండగా ఒకరు ఇలా ప్రశ్నించారు- "రాజా రామమోహనరాయ్, లోకమాన్య తిలక్‌ను, మిమ్ములను సృష్టించిన ఇంగ్లీషువిద్యను మీరు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?"-

గాంధీజీ అప్పుడు శ్రీ శంకరాచార్య, కబీరు, శివాజీ, తిలకు, రాజా రామమోహన్ రాయ్‌ఔన్నత్యాన్ని వివరిస్తూ ఇంగ్లీషువిద్యే దేశోన్నతికి కారణమనుకోడం కేవలం మన వ్యామోహమే కాని మరేమీకాదని ఆయన స్పష్టపరిచారు. ఇంగ్లీషు నేర్చుకోడం తప్పుకాదు. మనలో చాలామంది ఆ భాషను తెలుసుకోవాలి. మనం తప్పక నేర్చుకుందాం. కాని ఇప్పుడున్నట్లు అది విద్యాబోధనకు సాధనము కాజాలదు అని గాంధిఅన్నారు. ఈ అంశం రాజెన్ బాబు హృదయములో చెక్కుచెదరకుండా నిలిచివుందని వ్రాశారు.

శ్రీరాజెన్ బాబు వియన్నాలోని సంతాన్ బర్గులో జరిగిన అంతర్జాతీయ యుద్ధవ్యతిరేక సమ్మేళనములో పాల్గొన్నారు, అక్కడే ఆయన ప్రసంగించడానికి వేదికపైకి లొట్టే వరికి యుద్ధ అనుకూలురు వెందరు ఆయనను తీవ్రంగా కొట్టారు. గాయాలకు కట్లుకట్టుకొని ఆయన లండనువరకు ప్రయాణం సాగించినారు.

ఒకసారి పాట్నావద్ద రాజెను బాబు సన్నిహితమిత్రుడు- బందువు బాబూ వ్రజకిశోర్ ప్రసాదు మరణం, ఆ తరువాత వెంటనే కోడలు మరణం-ఈ శోకంలో వుండి ప్రసాదుబాబు పాట్నాకు వెళ్ళినపుడు హిందూ-ముస్లింల ఘర్షణల వల్ల అక్కడి గ్రామాలలో ఎంతో మంది మృత్యువాతబడి ఎన్నో ఇండ్లలో శోక సంతాపాల కోలాహలం మిన్నుముట్టుతున్న సమయములో తన శోకం ఒక విధముగా సిగ్గుపడి అణిగిపోయిందని రాజెను బాబు అనడం ఆయన ప్రజాజీవిత సంలీనతను చూపుతుంది.

రాజెనుబాబుఒకచోట తనఆత్మకథలో తన స్మృతులను చెప్పుకోడ మహాగ్రంథం.

ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి కార్మికులు-కర్నూలుత్యం సమస్య

గుంటకల్, ఏప్రిల్ 10

ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం (గుంటకల్) ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. వెంకటేశం ఇలా ప్రకటిస్తున్నారు:

"గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ఎన్.జి.ఓ. సోదరులకు ప్రకటించిన కరువుభత్యం పెంపకం రాష్ట్రవిద్యుత్ బోర్డుఉద్యోగులకు వర్తించదని వారి విషయమై బోర్డు తనే నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుందని ప్రకటించడం విద్యుత్కార్మికులకు తీవ్ర ఆశాభంగం, ఆందోళన కలిగించింది. 1965జూన్‌లో ముఖ్యమంత్రిచేసిన అదనపు కరువుభత్యం ప్రకటనలో విద్యుచ్ఛక్తి కార్మికులు (ఓ. ఎస్. ఎస్. వర్కుఛార్జుడు, ఎస్. ఎం. ఆర్) అందరికి వర్తిస్తుందని ప్రకటించిన ప్రభుత్వమే ఈనాడు ఈ విధంగా పాక్షికతను విద్యుచ్ఛక్తిబోర్డుపైకి త్రోయడానికి పూనుకోవడం శోచనీయం.

1959లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యున్మండలి ఏర్పరచినపుడు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులోనున్న పారిమియల్ ఉద్యోగులను, కార్మికులను అందరిని బోర్డుకు 'అరువు' పద్ధతిలో టాన్స్‌ఫర్ చేయడంజరిగింది. కాని ఈనాటివరకు 7సంవత్సరాలు గడచినా బోర్డుకు వసిబ్బందిని కూడా పూర్తిగా టాన్స్‌ఫర్ చేయడ జరుగలేదు. అలాంటప్పుడు ఒకే బోర్డు కింద పనిచేస్తున్న పారిమియల్ ఉద్యోగులు గవర్నమెంటు ఉద్యోగులుగా పరిగణింపబడడం, ప్రభుత్వము ఎస్.జి.ఓలకు ప్రకటించే కరువు భత్యం పెంపకం వగయిరాలు వర్తింపజేయడం, అదేబోర్డుకింద పనిచేస్తున్న కార్మికులు ప్రభుత్వోద్యోగులు కారని సాకులు చెబుతూ కరువు భత్యం పెంపకము కార్మికులకు వర్తింపచేసే విషయము విద్యుచ్ఛక్తిబోర్డు దయాదాక్షిణ్యాలకు వదిలేయటం విద్యుత్కార్మికులు సహించగు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కరువు భత్యం పెంపకం ఓ. ఎస్. ఎస్. వర్కుఛార్జుడు. ఎస్ ఎం.ఆర్. కాంటింజెంట్ మొదలగు అన్ని తరగతుల విద్యుత్కార్మికులకు ఉత్తర్వులు జారీ చేస్తూ ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాము, ఒకే యజమాని కింద పనిచేస్తున్న పారిమియల్ నిబ్బందికి, కార్మికులకు మధ్య ఏ లోగల తేడా తొలిగించి సమాన మూలవేతనాలకు సమాన కరువుభత్యాలను కోరుతున్నాము.

ఈ పక్షపాత వైఖరి ఇలాగే సాగినపక్షంలో ఆంధ్ర 11 జిల్లాలలోని విద్యుత్కార్మికులందరు కదలి. బహిష్కారాలతో తరువాయమైన కోర్కెల సాధనకై తగు చర్యలకు పూనుకోవలసి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, రాష్ట్ర విద్యుత్ బోర్డు కార్మికుల పట్ల సానుభూతితో ఈ కరువు భత్యము పెంచింపు. కార్మికులందరికి కూడా వర్తించులాగున ప్రకటించాలని కోరుతున్నాము".

పర్గి తాలూకా హరిజనుల సమావేశం

పర్గి, ఏప్రిల్ 10

ఇటీవల పర్గి తాలూకా హరిజనుల సమావేశం శ్రీ కె. బి. సుదర్శనము అధ్యక్షతనజరిగింది, ప్రస్తుతఅధికధరలు మరియు ఆహార కొరత క్లిష్టపరిస్థితుల బాధలకుగురియైన హరిజనులను సమాజములో ఆర్థిక.సాంఘిక అభివృద్ధిలోకి తెచ్చుటకు దళిత జాతీయ సంఘము ప్రాంచి పునరుద్ధరణము చేయబడి ఈ క్రింది సభ్యులు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి:

శ్రీయుతులు కె. బి. సుదర్శనము అధ్యక్షులు, కార్యదర్శి నర్సిములు ఉపాధ్యక్షులు, బి చంద్రయ్య ప్రధానకార్యదర్శి, పి జీవరత్నం సహాయకార్యదర్శి, ఆర్. సాయిలు కోశాధికారి. సభ్యులు ఎ చంద్రయ్య (నస్కల్) బి పాపయ్య బి లక్ష్మయ్య (కిష్టాపూర్) మహ్మదాబాద్ చెన్నయ్య, ఇ. ఎల్లయ్య, యమ్ రాములు (కంకల్) సదానంద.

ములో ఉపయోగము ఏమున్నదని ప్రశ్నించుకొని ఇలా సమాధానం చెబుతున్నారు.

"నేను చేసినది పొందినది ఏమైనా వున్నట్లయితే అది మరొకరి చలవ వల్లనే. మొదట అన్నయ్య అండ, తరువాత మహాత్మాగాంధీజీ అండ ఇవి లు తెలుసుకోవలసిన తెలుసుకొని నేర్చుకోవలసిన గొప్పతనం నాలో ఏమీలేదు."

ఇంతటి అప్రమేయమైన నమ్రతతో తన ఆత్మకథను వ్రాసుకున్న రాజెనుబాబు, రిపబ్లిక్ భారతావనికి రెండుసార్లు రాష్ట్రపతిగా కార్యభారాన్ని నిర్వహించి నవ భారత ప్రభుత్వంలో కూడా ఎన్నో నూతన విధానాలను రూపొందించి పోయారు.

ఈ మహనీయుని ఆత్మకథ ఈనాటి తరంవారికి నిస్వార్థాన్ని బోధించి, కార్యదీక్షను చూపుతున్న



తమధ్య హైదరాబాద్ నగరానికి విచ్చేసిన ప్రధాని రాయబారి జేన్ డార్డమ్ రాష్ట్ర గవర్నర్‌ను ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడారు.



హైదరాబాదు-ఎ

మంగళవారం ఏప్రిల్ 12

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా. 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 పాంజలి (విజయవాడ నుండి రిలే) 7-30 యస్. యల్. యస్. శాస్త్రి: వయొలిన్ 7-45 రాగ్ చర్చ 8-00 ఆం-వా. 8-15 సంకీర్తన మం, 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణసూచన,పత్రికా సమాప్తి.

మ॥12-30కార్మికులకార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-30 ఆం-వా. 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, 2-01 సుగం సంగీత్: 2-10 ఉ-వా. 2-20 యల్. రాయన్న. క్లారినెట్ 2-30 పత్రికా సమాప్తి.

సా॥5-30స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె 6-00 ఆం-వా, 6-05 పాంతీయవార్తలు (ఉర్దూ (హైదరాబాదు, కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె-వా, 7-15 దీక్ష (విజయవాడ నుండి రిలే) 7-25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం, 7-30 రేడియో వార్తావాహిని 7-45 వ్యర్థవస్తువులకు పార్థక్య ప్రసంగం 7-55 విరామ సంగీతం 8-00 మీరుకోరిన పాటలు 8-30 ఢిల్లీనుండి రిలే 8-40యల్.రాయన్న క్లారినెట్ 8-50 పార్లమెంటులోపేడు, 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9 20 విజయవాడ వలె 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, నేటి భావన, జనగణమన, పత్రికా సమాప్తి.

హైదరాబాదు బి

8942 మీ (8355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసారసమాప్తి.

4902 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవలె, 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-20 హైదరాబాదు ఎవలె, 2-10 గానమధ 2-30 పత్రికా సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎవలె, 7-00 తె-వా, 7 15 హైదరాబాదు ఎ వలె, 8-30 సుబద్ధ సంగీత్: 8-50 హైదరాబాదు ఎ వలె, 9-15 ఫోకస్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, నేటి భావన, జనగణమన, పత్రికా సమాప్తి.

విజయవాడ

857,1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, సుప్రభాతం, పత్రికా విశేషాలు, 6-40 ఆం-వా, 6-45భక్తిరంజని. (హైదరాబాద్ నుండి రిలే). 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంజలి 7-30 సంగీత దీక్షణ, 7-45 వయొలిన్ ప్రక్రియము; నిలయవిద్వాంసులు 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బి. రామకృష్ణశాస్త్రి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 ఆం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, పురాణకాలక్షేపం, (రామాయణం:ది) 6-00 ఆం-వా, 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00తె-వా,7-15దీక్ష, 7-25 ముఖ్యప్రకటనలు, విరామసంగీతం, 7 30 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే),7-45 చిత్రతరంగిణి 8-00 ఉభయభాషలలో పరి 8-15 లహరేం హిందీలో కదంబ కార్యక్రమం 8-30 ఢిల్లీనుండి రిలే, 8.45 విరామ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా. 9-15 ఫోకస్, 9-30 పార్థక్య పద్మయం హరికథ గుమ్మడి సూర్య నారాయణ భాగవతర్ 10 30 ఆం-వా, 10 35 వాతావరణ సూచన, జనగణమన, పత్రికా సమాప్తి

ఇతర లోకాలతో సంభాషణలు సాధ్యమా?

ఇతర గోళాలలో వున్న జీవులతో సంబంధాలు నెరపడం సాధ్యమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారా? అంతర్జాతీయ ఖగోళయాన సమాఖ్య ఉపాధ్యక్షుడైన రెకోస్లావాక్ శాస్త్రవేత్త డా॥ రుడాల్ఫ్ పెసెక్ యీవిషయాన్ని గూర్చి యీరీతిగువిధంగా అభిప్రాయపడుతున్నారు

ఇతరలోకాలలోని జీవులతో సంబంధాలు నెరపులోవడం సాధ్యమా? అని ప్రశ్నించగా రెకోస్లావాక్ ఖగోళ విజ్ఞానవేత్తను ప్రశ్నించగా ఆయన యిలా అన్నారు: "1950 లో అంతర్జాతీయ ఖగోళయాన సమాఖ్యను స్థాపించినప్పుడు చాలామంది ఖగోళయానం ఊహాగానమని పరిహసించారు. కాని ఈనాడు కృత్రిమ ఉపగ్రహాలను ఎగరవేస్తూవుంటే ఎవరూ ఆశ్చర్య పోవడం లేదు. నిజానికి యింకాచం/దలోళంలో మనిషి అడుగుపెట్టలేదని ఆశ్చర్యపడుతున్నారు!

"ఇతర ప్రపంచాలతో సంబంధాలు నెరపడం గురించి యిదివరకు రెండు మహాసభలలో చర్చించడం జరిగింది. వాటిలో ఒకటి అమెరికాలోనూ, యింకొక సభ సోవియట్ దేశంలోనూ జరిగింది, మనం రేడియో ఆస్ట్రానమీ, రేడియోకెమిస్ట్రీ, సైబర్నెటిక్స్, జీవశాస్త్రం మొదలైన విజ్ఞాన శాస్త్రాలలో వాడిచిన విజయాలనుబట్టి యితర లోకాలతో సంబంధాలు నెరపగలమని చెబితే సమర్థనీయమే

"ప్రారంభంలో మనం తక్కువ దూరాలను చేరుకునేందుకు ప్రయత్నించాలి; అంటే, సుమారు ఒక వెయ్యి సంవత్సరాల దూరానగల వాటిని గురించి పరిశోధించాలి. అలాచేస్తే పదేళ్ళలో దాదాపు 264,000 నక్షత్రాలగూర్చి పరిశోధించగలము తరువాత యింకా దూరంగావున్న నక్షత్రమండలాల గూర్చి ఆలోచించవచ్చును అక్కడి జీవులతో సంభాషించాలంటే మనం యీ నక్షత్రాలకు వెళ్ళవక్కర లేదు. విద్యుదయస్కాంత తరంగాలను పంపవచ్చును. అక్కడి నాగరికతలు మన నాగరికత స్థాయిని చేరుకునే వుంటాయని మన ఊహ. అక్కడివారు యిటువంటి తరంగాలను పంపగలరు. అంతేకాదు, ఇతర గోళాలలో మన స్థాయికంటె ఉన్నతమైన నాగరికతలు కూడా ఉండవచ్చును గదా. వారికి మనకంటే శక్తివంతమైన రేడియో తరంగాలను పంపినా పంపవచ్చును.

"ఒక కృత్రిమ భాషద్వారా సంభాషణలు జరపవచ్చును. గణిత భాషాశాస్త్రం యీభాషను సృష్టించగలదు.

"అంతరిక్షంలో ఎలాంటి పరిస్థితుల్లో ప్రాణి మనుగడ సాధ్యమో మనము తెలుసుకోగలుగుతాము. సాంఘిక పరిణామ సూత్రాలను గురించి మరింత బాగా అర్థంచేసుకోడానికి మనకంటే ఉన్నతస్థాయి నాగరికతలనుండి మనం సమాచారం గ్రహించవచ్చును. అనేక వేల సంవత్సరాలలో సాధించగల సాంకేతిక విజ్ఞానం అక్కడినుండి ఒక్కసారిగా పేరరించగలుగుతాము. అంటే మాటలుగల ఒక టెలిగ్రామును ఒక శాంతి సంవత్సరం దూరానికి పంపేందుకు సుమారు అయిదువెంట్లు ఖర్చు అవుతాయి. దూరం పెరిగేకొద్దీ ఖర్చు ఎక్కువవుతుంది. ఒక ప్రత్యేక కేంద్రాన్ని నిర్మించడానికి రాదావు మూడుకోట్ల డాలర్లు అవసరము. ఇలాంటి కేంద్రాలు అయిదు లేక పదివుంటే త్వరలోనే సమాచారాలు పంపించవచ్చును.

"అప్పుడు మనంఅంతరిక్ష సంస్కృతి నాగరికతలనే భావాన్ని గురించి ఆలోచించవచ్చును. ఇతర గోళాలలోని జీవులతో జరిగే సంభాషణలు మనలో ఎలాటి సాంఘిక, మానసిక ప్రభావాన్నికలుగజేస్తాయో మొదట పరిశీలించవలసి వుంటుంది".

హత్య ఆత్మహత్య?

అనంతపూర్, ఏప్రిల్ 10

తనకల్ పంచాయత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈవెల 2వ తేదీన తన ఆఫీసులో పడివున్నారు. పోలీసులు లోపలికి గడియవేసివున్న తలుపును తెరచి చూడగా శవం ప్రేలాడుతూ ఉన్నది. శవం పరీక్ష నిమిత్తం పంపబడినది.

గుడివాడ హోమియోపథిక్ వైద్యకళాశాల వార్షికోత్సవాలు

గుడివాడ, ఏప్రిల్ 10

గుడివాడలోని ఆంధ్ర ప్రాంతీయ హోమియోపథిక్ వైద్యకళాశాల 21వ వార్షికోత్సవానికి ఇటీవల పంచాయత్‌రాజ్ మంత్రి డా॥ యం. యస్. లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం చేశారు.

హోమియోపథిక్ వైద్యము ఇతర వైద్య ప్రక్రియలు కుదుర్చని రోగాలను కుదుర్చుతున్నదని, ప్రభుత్వం ఈ వైద్యాన్ని గుర్తించినపుడు తగిన సహాయం చేయవలసిన బాధ్యతకూడా వుంటుందని మంత్రి ఈ సందర్భములో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ ఉత్సవాలకి గుడివాడసమితి ప్రెసిడెంట్ శ్రీ పర్చూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. డా॥ ఎం. కుటుంబరావు అతిథులకుస్వాగతం చెప్పారు, డా॥ ఈ. రామలింగేశ్వరరావు సందేశాలను చదివారు. విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ జి. వెంకటరావు నివేదికను సమర్పించారు.

సర్ - జడ్జి శ్రీ ఆర్. సదాశివన్, శ్రీ జి. వి. అప్పారావు, శ్రీ యస్. వి యస్. ప్రభృతులందరూ ప్రసంగించారు.

ముఖ్యమంత్రులకు ప్రధాని విందు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు విందు ఇచ్చారు. ఈవిందుకు కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్, హోం మంత్రి శ్రీ నందా హాజరయినారు. ఈ విందులో దేశరాజకీయ పరిస్థితి రాష్ట్రాల సమస్యలు చర్చకు వచ్చాయి.

15-4-66 (శుక్ర) మ॥ 12-30 కు విడుదల

ప్రపంచాన్నంతటిని భయోత్పాతం కలిగించే భయంకర వ్యక్తి

ఓ.ఎస్.ఎస్. 117 మిషన్ ఫర్ ఎ కిల్లర్

(వయోజనులకు మాత్రమే) (ఈస్ట్‌మన్ కలర్ - ఫ్రాన్స్‌స్కోప్)

(వయోజనులకు మాత్రమే)

ఈస్ట్‌మన్ కలర్ (ఫ్రాన్స్‌స్కోప్)

తా॥ మైలేన్, డెమాన్‌గెట్, ఫ్రెడ్ స్టాఫర్డు,

దర్శకత్వం: ఆంద్రే హానీబెలె

నౌరంగ్ - హైదరాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు:

12-30, 3 30, 6-00, 9-30

—విజయ రిలీజ్

12వ సంయుక్త వారం

భారతీయ మహిళ ఔన్నత్యం, త్యాగనిరతినిచూపే మహత్తరగాథా చిత్రం

కల్పనా లోక్: " " (ఈస్ట్‌మన్ కలర్)

కాజల్

తా॥ రాజ్‌కుమార్, మీనాకుమారి, ధర్మేంద్ర, పద్మిని, వైజయంతిమాల, దుర్గాఖోటె, జాగిర్దార్, శివారి ముంతాజ్, హెలెన్ మరియు మహమూద్.

నిర్మాత: పన్నాలాల్ మహేశ్వరి — దర్శకత్వం: రామమహేశ్వరి

సంగీతం: రవి — పాటలు: సాహిర్

లిబర్టీ-హైదరాబాద్ — ప్రకాశ్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30

సటరాజ్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-45, 6-15, 9-30

మరియు రీగల్-లాతూర్ — రీగల్-కరీంనగర్

—హేమ ఫిల్మ్స్ ఎక్స్ఛేంజ్ (తెలుగురాష్ట్రం) ద్వారా రిలీజ్

Edited printed and published by: K. Ramakrishna Reddy M.A. for the Golkonda publications, Ltd At Golkonda printingpress Hyderabad (A.P.)